తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 39 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: తెలంగాణ మంగళవారం 10-9- 2024 వెల: 5/రూ -

## బీమా ప్రీమియంపై జీఎస్టీ తగ్గింపు!

జీఎస్టీ మండలిలో విస్తృత ఏకాభిప్రాయం

నవంబరు భేటీలో తగ్గింపుపై నిర్ణయం

క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ 5 శాతానికి తగ్గింపు

చిరుతిళ్లపై 18 నుంచి 12 శాతానికి..




## తెలుగు ముఖ్యం కాదంటే తెలుగువారిని అవమానించినట్లే

ఒక రాష్ట్రం గొప్ప.. మరో రాష్ట్రం కాదు అని ఉండదు

ఈ చిన్న విషయాన్ని అర్థం చేసుకోకపోవడం వల్లే పోరాటాలు

మోదీపై ప్రజలకు భయం పోయింది

అమెరికాలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: "తెలుగు అంటే ఒక భాష కాదు. ఒక చరిత్ర.. ఒక సంప్రదాయం.. ఒక సంస్కృతి" అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ ఆదివారం డాల్‌సలో..



## దేశంలో మంకీపాక్స్ నిర్ధారణ

విదేశాల నుంచి వచ్చిన వ్యక్తికి వైరస్ ఉన్నట్టు గుర్తింపు

క్లేడ్ 2 రకం వైరస్‌గా గుర్తింపు

రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ: మంకీపాక్స్ (ఎంపాక్స్) పెద్ద ఎత్తున వ్యాప్తి చెందుతున్న ఆఫ్రికా దేశం నుంచి ఇటీవల భారత్‌కు వచ్చిన ఓ వ్యక్తికి 'ఎంపాక్స్' ఉందని నిర్ధారణ అయింది.

2లో

## 11న గుంటూరుకు వైఎస్ జగన్

తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎల్లుండి(సెప్టెంబర్ 11న) గుంటూరు వెళ్లనున్నారు.

# కాలుష్య రహితంగా గ్రీన్ ఫార్మా సిటీ..

దాని అభివృద్ధిని వేగవంతం చేయండి

భారీ పెట్టుబడులకు ప్రముఖ కంపెనీలు సిద్ధం

అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




హైదరాబాద్: తెలంగాణ సాధనలో అసలైన ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని.. అలాంటి వ్యక్తిని బీఆర్ఎస్ నేత కె.చంద్రశేఖర్‌రావు తీవ్రంగా అవమానించారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. త్యాగమనే పదం కొండా లక్ష్మణ్‌కే చెల్లుతుందని, కేసీఆర్ త్యాగాలు చేశానంటూ చెప్పుకోవడం ఏమా త్రం సరికాదని వ్యాఖ్యానించారు.



## వరద మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం

హైదరాబాద్: రాష్ట్రంలో ఇటీవలి వరదల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున సాయం అందించనున్నట్టు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. వరదలతో ప్రభావితమైన ప్రతి కుటుంబానికి రూ. 16,500 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాలు ఇటీవలి వర్షాలకు ప్రభావితం అయ్యాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 మంది ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాలకు సాయం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల ప్రభావంపై సోమవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎస్ శాంతికుమారి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్‌లతోపాటు మున్సిపల్, వ్యవసాయం, పంచాయతీరాజ్, విద్యుత్, విద్య, రహదారులు, భవనాలు, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు ఇందులో పాల్గొన్నారు.

2లో

## స్పీకర్ స్పందించకుంటే మళ్లీ కోర్టుకే!

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు విషయంలో బీఆర్ఎస్ యోచన


హైకోర్టు తాజా తీర్పుపై స్పీకర్ వైఖరిని బట్టి భవిష్యత్తు పోరాటంపై నిర్ణయం

మహారాష్ట్ర, హిమాచల్‌లో ఫిరాయింపులు.. స్పీకర్లు, కోర్టుల స్పందనపై అధ్యయనం

మహారాష్ట్రలో రెండేళ్లుగా నలుగుతున్న అనర్హత అంశం

హిమాచల్‌ప్రదేశ్‌లో అనర్హులుగా ప్రకటించిన స్పీకర్..

స్టేకు సుప్రీం నిరాకరణతో ఉప ఎన్నికలు



## ప్రజల కోసమే ఈ యుద్ధం


ప్రజల కోసమే ఈ యుద్ధం

ఏడాది కిందట నాకు అండగా నిలిచారు

అర్బన్ కంపెనీకి ఫోన్ చేస్తే ఇంటికే వచ్చి కొన్ని రిపేర్లు

ముంపు ప్రాంతాల్లో ఇంటింటికీ ఉచితంగా దుస్తులు

### బుడమేరు వరద బెజవాడను తాకకుండా అన్నీ చేస్తాం: చంద్రబాబు



అమరావతి: సరిగ్గా ఏడాది కిందట జగన్ ప్రభు త్వం నన్ను తప్పుడు కేసుల్లో ఇరికించి జైలుకు పంపించినప్పుడు ప్రజలు నా కోసం పోరాటం చేశారు. ఈ రోజు వారికి కష్టం వస్తే వరద ప్రాంతాల్లో బాధితులను ఆదుకోవడానికి నేను యుద్ధం చేస్తున్నాను' అని సీఎం చంద్రబాబు అన్నారు. సోమవా రం 9వ రోజు కూడా విజయవాడలోని ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన.. సింగ్ నగర్ ఫ్లై ఓవర్ వద్ద మాట్లాడారు. 'ఆ రోజు నన్ను ప్రభుత్వం బస్సులో నుం చి దించి జైలుకు పంపింది. ఈ రోజు అదే బస్సులో కూర్చుని ప్రజల కోసం పనిచేస్తున్నాను. ఆ రోజు నా కోసం 80 దేశాల్లో తెలుగువారు రోడ్ల మీదకు వచ్చి నిరసన తెలిపారు. నాకు అండగా నిలిచారు. నేను కూడా అదే స్థాయిలో నిలిచి పనిచేస్తున్నాను' అన్నారు.



# కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి ఏఐటీయుసి జిల్లా సహాయ కార్యదర్శి గంగయ్య డిమాండ్

అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో: అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఇచ్చోడ జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్లో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి. గారు కల్లేపల్లి గంగయ్య గారు ముఖ్యఅతిథిగా రావడం జరిగింది అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని కోడిగుడ్లు ప్రభుత్వమే సర్ప ర చేయాలి మిస్సార్జీలు 25 రూపాయలు ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సంవత్సరానికి రెండు జతల బట్టలు అదేవిధంగా ఈఎస్ఐ సౌకర్యం పీఎఫ్ సౌకర్యం కల్పించాలని నిత్యవసర ధరలు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వమే అన్ని భరించి సౌకర్యం కల్పించాలని కోరుతున్నాం ఏ ఐ టీ యు సి. జిల్లా సహాయ కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య అన్నారు మధ్యాహ్న భోజన కార్మికులు కొత్తూరు సంజు అనెల నరసవ్వ అన్నల కలవ కల మచ్చ సవిత మధు బానోజ మచ్చ వెంకటేష్ మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొనడం జరిగింది.

# స్పీకర్ స్పందించకుంటే మళ్లీ కోర్టుకే!

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు విషయంలో అసెంబ్లీ స్పీకర్ నుంచి సానుకూల స్పందన రాని పక్షంలో మరోమారు కోర్టును ఆశ్రయించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఫిరాయింపులపై పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద వేసిన రిట్ పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టు సోమవారం తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. స్పీకర్ నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ ప్రసాద్‌కుమార్ అనుసరించే వైఖరిని బట్టి తమ భవిష్యత్తు న్యాయ పోరాటం ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ వర్గాలు చెప్తున్నాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్‌రావు (భద్రాచలం), కడియం శ్రీహరి (స్టేషన్ ఘనపూర్)పై అనర్హత వేటు వేయాలని కోరుతూ ఈ ఏడాది మార్చిలో స్పీకర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. స్పీకర్ స్పందించకపోవడంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో హైకోర్టును ఆశ్రయించింది. తాజాగా కోర్టు తీర్పు నేపథ్యంలో.. ఇటీవలి కాలంలో ఇదే తరహాలో ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఆయా రాష్ట్రాల స్పీకర్లు అనుసరించిన వైఖరిని బీఆర్ఎస్ పరిశీలిస్తోంది. మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్‌లో చోటు చేసుకున్న ఫిరాయింపులు, ఆయా సందర్భాల్లో స్పీకర్, కోర్టులు స్పందించిన తీరును అధ్యయనం చేస్తోంది.

## వరద మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షలో వరద నష్టాన్ని అంచనా వేయడంతోపాటు దాన్ని పూడ్చుకునేందుకు ఎన్ని నిధులు కావాలన్న దానిపై చర్చించారు. వరదలు, నష్టంపై కేంద్రానికి పంపాల్సిన నివేదికలో పొందుపర్చాల్సిన అంశాలపై మంత్రి పొంగులేటి అధికారులకు పలు సూచనలు చేశారు. వరద బాధితులకు యుద్ధ ప్రాతిపదికన సాయం అందించాలని ఆదేశించారు. బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. మానవతా దృక్పథంతో సాయం పెంపు సమీక్షలో అధికారులు మాట్లాడుతూ.. వరదల కారణంగా ఖమ్మం జిల్లాలో ఆరుగురు, కొత్తగూడెంలో ఐదుగురు, ములుగులో నలుగురు, కామారెడ్డి, వనపర్తిలలో ముగ్గురి చొప్పున చనిపోయారని మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి పొంగులేటి.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయంతోపాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, వరదలతో పూర్తిగా, పాక్షికంగా కూలిపోయిన ఇళ్లను గుర్తించి.. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ఈ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు.

# 11న గుంటూరుకు వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు జైల్లో ఉన్న వైఎస్సార్‌సీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను జగన్ పరామర్శించనున్నారు. టీడీపీ కార్యాలయం దాడి కేసు తిరగదోడి మరీ.. చంద్రబాబు ప్రభుత్వం సురేష్‌పై అక్రమ కేసు పెట్టి అరెస్ట్ చేయించిన సంగతి తెలిసిందే. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యథేచ్ఛగా వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తూ.. ఇష్టానుసారం కేసులను బనాయిస్తోంది. ఈ క్రమంలో చట్టాన్ని, న్యాయస్థానాలను కూడా ఉల్లంఘిస్తోంది. రాజకీయ ప్రతీకార చర్యల్లో భాగంగానే.. నందిగం సురేష్‌ను కూడా అరెస్టు చేశారు. మంగళగిరి కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. మూడేళ్ల క్రితం(2021) నాటి సీఎం వైఎస్ జగన్‌పై టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి తీవ్ర పదజాలంతో దూషణలు చేశారు. దీంతో మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ఈ ఘర్షణలకు సంబంధించిన కేసును అధికారంలోకి రాగానే.. చంద్రబాబు ప్రభుత్వం తిరిగి తెరిచింది. ఉద్దేశపూర్వకంగా.. కొంతమంది దగ్గరి నుంచి సాక్ష్యం పేరుతో స్టేట్‌మెంట్లు తీసుకుంది. ఆపై కొందరు వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టింది.

# కాలుష్య రహితంగా గ్రీన్ ఫార్మా సిటీ..



(మొదటి పేజీ తరువాయి)

సోమవారం హైదరాబాద్ నాంపల్లిలోని లలితకళాతోరణంలో జరిగిన కార్యక్రమంలో 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ)ని సీఎం రేవంత్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. వివరాలు రేవంత్ మాటల్లోనే.. "తెలంగాణ ఉద్యమంలో భాగంగా కేసీఆర్‌కు నీడనిచ్చిన వ్యక్తి కొండా లక్ష్మణ్. ఆయన సొంత ఇల్లు (జలదృశ్యం)ను కేసీఆర్‌కు ఇస్తే.. కనీసం మర్యాద కూడా ఇవ్వకుండా కేసీఆర్ వ్యవహరించారు. ఉద్యమం పేరుతో రాజకీయ రాజీనామాలు చేశారు. ఎలక్షన్, సెలెక్షన్, కలెక్షన్ అనే మార్గంలో భారీగా లబ్ధి పొందాడు. ఉద్యమం కోసం త్యాగం చేసిన కొండా లక్ష్మణ్‌కు ఎలాంటి ఆస్తులు లేవు. కానీ కేసీఆర్, ఆయన కుటుంబం మాత్రం టీవీ చానళ్లు, పత్రికలు, బిల్డింగులు, ఫాంహౌజ్‌లు, ఇతర ఆస్తులు సంపాదించుకున్నారు.

**రాష్ట్రంలోనే చేనేత టెక్నాలజీ చదువు కోసం..**

పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ఎనాడూ చేనేతల అభివృద్ధి కోసం ఆలోచించలేదు. రాష్ట్ర విద్యార్థులు హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సులో చేరాలంటే.. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు వెంకటగిరికో, ఒడిశా రాష్ట్రానికో పోవాల్సిన పరిస్థితి. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు కాగానే ఈ అంశం నా దృష్టికి వచ్చింది. వెంటనే ఉప ముఖ్యమంత్రి భట్టితో కలిసి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌లకు వినతిపత్రం ఇచ్చాం. వారు సానుకూలంగా స్పందించి ఐఐహెచ్‌టీని మంజూరు చేశారు. వెంటనే దీనిని అందుబాటులోకి వచ్చేలా అధికారులు చకచకా ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం తెలుగు యూనివర్సిటీలో తరగతులు ప్రారంభిస్తున్నా.. త్వరలో స్కిల్ యూనివర్సిటీ ప్రాంగణంలో దీనిని ఏర్పాటు చేస్తాం.

చేనేత ఉత్పత్తులంటే గత ప్రభుత్వంలో సినీతారల తళుకుబెళుకులే ఉండేవి. ఒక్క చేనేత కార్మికుడికి కూడా ప్రయోజనం కలగలేదు. గతంలో బతుకమ్మ చీరల పేరిట చేనేత కార్మికులకు పనికల్పిస్తామంటూ ఆర్భాటం చేశారే తప్ప నిధులు విడుదల చేయలేదు. మా ప్రభుత్వం తక్షణమే రూ.290కోట్ల బకాయిలు విడుదల చేసింది. బతుకమ్మ చీరల కంటే మెరుగైన నాణ్యతతో కూడిన చీరెలను 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల(ఎస్‌హెచ్‌జీ) సభ్యులకు ఇవ్వాలని నిర్ణయించాం. ఏటా ఒక్కొక్కరికి రెండు చీరల చొప్పున పంపిణీ చేస్తాం. ఏడాదికి దాదాపు 1.30కోట్ల ఈ చీరల ఆర్డర్‌ను నేతన్నలకు ఇస్తాం. చేనేత రుణాల భారం రూ.30కోట్లను తప్పకుండా మాఫీ చేస్తాం. ప్రజా ప్రభుత్వానికి రైతన్న ఎంత ముఖ్యమో నేతన్న కూడా అంతే ముఖ్యం. ఏ సమస్య వచ్చినా పెద్దన్నలా ముందుండి పరిష్కరిస్తా.."అని రేవంత్ చెప్పారు. కార్యక్రమంలో మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మాది మాటలతో మభ్య పెట్టే ప్రభుత్వం కాదు: మంత్రి తుమ్మల**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వం మాటలతో మభ్యపెట్టేది కాదని.. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం అమలు చేసే పథకాలు సమర్థవంతంగా అందేలా చూసేందుకు ముఖ్య కార్యదర్శి స్థాయిలో ఉన్న శైలజా రామయ్యర్‌కు ఆ శాఖ బాధ్యతలను అదనంగా అప్పగించామని తెలిపారు. చేనేత కార్మికులు ఎలాంటి సమస్యలున్నా ఆమెకు నేరుగా వివరించాలన్నారు.

ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సోమవారం ఆయనకు రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్ నివాసంలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. తెలంగాణ భాషా సాహిత్యానికి కాళోజీ చేసిన సేవలను స్మరించుకున్నారు.

# తెలుగు ముఖ్యం కాదంటే తెలుగువారిని అవమానించినట్లే

టెక్సస్ ఇండియన్ అమెరికన్ కమ్యూనిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, ఆరెస్సెసపై నిప్పులు కురిపించారు. భారత సమాఖ్య వ్యవస్థ గురించి మాట్లాడుతూ.. తెలుగును ప్రత్యేకంగా ప్రస్తావించారు. "భారత జాతీయగీతం అన్ని రాష్ట్రాలను ప్రతిబింబిస్తుంది. అన్ని రాష్ట్రాలను సమానంగా చూపిస్తుంది.ఒక రాష్ట్రం మాత్రమే గొప్ప అని ఎక్కడా చెప్పదు. ఏ రాష్ట్రం ఎక్కువా కాదు. తక్కువా కాదు. భాషలు సంప్రదాయాలు కూడా సమానమే. తెలుగునే తీసుకోండి.. మనం తెలుగు కేవలం భాషగా మాత్రమే కాకుండా.. చరిత్ర, సంప్రదాయం, సంస్కృతిగా చూస్తాం. హిందీతో పోలిస్తే తెలుగు భాష అంత ముఖ్యం కాదని ఒకవేళ ఆ రాష్ట్ర ప్రజలకు చెబితే.. అది వారిని అవమానించినట్లే" అని వ్యాఖ్యానించారు. ఈ చిన్న తేడాను కొందరు అర్థం చేసుకోకపోవడం వల్లే భారత్‌లో పోరాటాలు జరుగుతున్నాయంటూ బీజేపీపై ఫైర్ అయ్యారు.భారత రాజకీయాల్లో ప్రేమ, గౌరమర్యాదలు, మానవత్వం లోపించాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాము(కాంగ్రెస్) మాత్రం కుల, మత, సంస్కృతి, చరిత్ర అనే తరతమబేధాల్లేకుండా ప్రతి ఒక్కరికీ సమానావకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తామని ఉద్ఘాటించారు. "ఆరెస్సెస్ భారత్‌ను ఒక భావజాలంగా భావిస్తుంది. మహిళలు ఇంటికే పరిమితమవ్వాలనే ధోరణిలో ఉంటుంది. మేము మాత్రం భారత్ అంటే.. బహుళ భావజాలాలు అని విశ్వసిస్తాం. అమెరికా మాదిరిగానే మేము కూడా ప్రతి ఒక్కరికీ భాగస్వామ్యం కల్పించాలని కోరుకుంటాం. కుల, మత బేధాల్లేకుండా ప్రతి ఒక్కరూ తమ కలలను సాకారం చేసుకునేందుకు సహకరిస్తాం" అని స్పష్టం చేశారు. భారత ఎన్నికల ఫలితాలు వచ్చిన కొద్ది క్షణాల్లోనే.. ప్రజలు బీజేపీకి, ప్రధాని మోదీకి భయపడడం మానేశారనే విషయాన్ని తాను గుర్తించానన్నారు. ఇది రాజ్యాంగాన్ని అర్థం చేసుకున్న ప్రజలు సాధించిన భారీ విజయంగా ఆయన అభివర్ణించారు. "నేను ఏం చెప్పాలనుకుంటున్నానంటే.. భారత్ అంటే.. రాష్ట్రాల సమాఖ్య. అందుకే అన్ని ప్రాంతాలను, భాషలను, సంస్కృతులను గౌరవించాలి. అన్ని కులాలను గౌరవించాలి" అని వ్యాఖ్యానించారు. ఈ తరతమబేధాలతోనే భారత్‌లో నైపుణ్యం ఉన్నవారిని పక్కనపెడుతున్నారని పేర్కొంటూ.. మహాభారతంలో ఏకలవ్యుడి ఉదంతాన్ని ఉటంకించారు. "నైపుణ్యత ఉన్నవారిని పాలకులు గౌరవించడం లేదనేది నా భావన" అని స్పష్టం చేశారు. తాము విపక్షంలో ఉన్నామని.. విపక్షం అంటే ప్రజల గొంతుక అని అన్నారు. భారత్, అమెరికా మధ్య స్వేచ్ఛాయుత రాకపోకలు ఉండాలనేదే తన ఆకాంక్ష అని వివరించారు. చైనాతో పోలిస్తే భారత్‌లో నిరుద్యోగం ఎక్కువ ఉందన్నారు. భారత్ సహా.. పాశ్చాత్య దేశాలు, అమెరికా, ఐరోపా ఉత్పత్తిని మానేసి.. ఆ పనిని చైనాకు అప్పజెప్పాయని, దీని వల్ల ఈ దేశాల్లో నిరుద్యోగం పెరిగిందని పేర్కొన్నారు.ఆరెస్సెస్, బీజేపీపై రాహుల్‌గాంధీ అమెరికాలో చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక ద్రోహికి ఆరెస్సెస్ అంటే అర్థం కాదని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఆరెస్సెసను అర్థం చేసుకోవాలంటే రాహుల్ ఎన్నో జన్మలెత్తాలని, దేశాన్ని విమర్శించేందుకు విదేశాలకు వెళ్లేవారికి సంఘ్ మూల సిద్ధాంతాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఆరెస్సెస్ పాత్ర గురించి రాహుల్ ఏదైనా టెక్నాలజీని ఉపయోగించి.. తన నానమ్మ దగ్గర తెలుసుకోవాలన్నారు.భారతదేశ విలువల నుంచి ఆరెస్సెస్ జన్మించిందన్నారు. రాహుల్ చైనాను బలపరిచేందుకు ఉత్సుకత ప్రదర్శిస్తుంటారని బీజేపీ అధికార ప్రతిని?ధులు ప్రదీప్ భండారీ, గౌరవ్ భాటియా అన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీతో రాహుల్ ఎంవోయూ కుదుర్చుకున్నారా? అని ప్రశ్నించారు. రాహుల్ బెయిల్‌పై ఉన్నందుకే భారత న్యాయవ్యవస్థను విమర్శిస్తున్నారన్నారు.

## బీమా ప్రీమియంపై

# జీఎస్టీ తగ్గింపు!

న్యూఢిల్లీ: ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియం చెల్లింపులపై విధిస్తున్న జీఎస్టీని తగ్గించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. బీమా ప్రీమియంలపై ప్రస్తుతం 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నారు. దీన్ని తగ్గించే విషయమై జీఎస్టీ మండలి విస్తృత ఏకాభిప్రాయానికి వచ్చినట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. సోమవారం ఆమె నేతృత్వంలో జీఎస్టీ మండలి 54వ సమావేశం జరిగింది. అనంతరం మంత్రి విలేకర్లతో మాట్లాడారు. బీమా ప్రీమియంలపై ఎంత మేరకు పన్ను తగ్గించాలనే అంశంపై నవంబరులో జరిగే జీఎస్టీ మండలి సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియం చెల్లింపులపై జీఎస్టీని తగ్గిస్తే కలిగే ప్రభావాలపై కేంద్రం, రాష్ట్రాల పన్నుల అధికారులతో కూడిన ఫిట్‌మెంట్ కమిటీ సమగ్ర నివేదికను జీఎస్టీ మండలికి అందజేసింది.బీమా ప్రీమియంలపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం జీఎస్టీని తగ్గించాలని రాష్ట్రాలన్నీ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు నిర్మల తెలిపారు. దీనిపై వచ్చే నెలాఖరులోగా నివేదిక సమర్పించాలని బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి నేతృత్వంలోని మంత్రుల బృందాన్ని ఆదేశించినట్లు చెప్పారు. ఆ నివేదికను పరిశీలించిన తర్వాత నవంబరులో జరిగే మండలి భేటీలో బీమా ప్రీమియంపై ఎంత మేరకు జీఎస్టీ తగ్గించాలనేదానిపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇక తాజా సమావేశంలో క్యాన్సర్ ఔషధాలపై 12 శాతంగా ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని నిర్ణయించినట్లు చెప్పారు. మతపరమైన ప్రయాణాల్లో ఉపయోగించే హెలికాప్టర్ సర్వీసులపై 18 శాతం ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని నిర్ణయించినట్లు నిర్మల వెల్లడించారు. అలాగే చిరుతిళ్ల (స్నాక్స్)పై ఉన్న 18 శాతం జీఎస్టీని 12 శాతానికి తగ్గిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ గేమింగ్‌పై 28 శాతం జీఎస్టీ వసూలు చేయాలని నిర్ణయంచిన తర్వాత (2023, అక్టోబరు 1) నుంచి ఆర్నెల్లలోనే ఈ రంగంలో పన్ను వసూళ్లు 412 శాతం పెరిగి రూ.6909 కోట్లకు చేరాయని నిర్మల వెల్లడించారు.

# ప్రజల కోసమే ఈ యుద్ధం

'వరద నీటిలో కొందరు 7 రోజులు.. మరికొందరు 9 రోజులు ఉం డాల్సి రావడం మహా విషాదం. గత ప్రభుత్వం బుడమేరుకు పడిన గండ్లను పట్టించుకోలేదు. బుడమేరును ఆక్రమించుకుంటే వదిలేశారు. తామూ కొన్ని ఆక్రమించి అమ్ముకున్నారు. వీటిన్నింటి వల్ల రెండున్నర లక్షల కుటుంబాలు యాతనలు పడా ల్సి వచ్చింది. మేం ఎన్ని చేయాలో అన్నీ చేశాం. చివరి వ్యక్తి వరకు సాయం అం దించాలని ప్రయత్నించాం. నేను స్వయంగా తిరిగితే సరిగ్గా విషయం తెలుస్తుందని ప్రతి రోజూ ముంపు ప్రాంతంలో తిరిగాను. రేషన్ ఇచ్చినా ఈ రోజూ ఆహార ప్యాకె ట్లు సరఫరా చేశాం' అని వెల్లడించారు. 'బట్టలన్నీ తడిచిపోయాయని ఇవాళ చెప్పా రు. బాధితులందరికీ ఇంటికో జత బట్టలు ఉచితంగా ఇవ్వాలని ఆదేశించా. ఇళ్లలో ఎలక్ట్రికల్‌బీ ప్లంబింగ్, కార్పెంటరీ, పెయింటింగ్ వంటి పనులు, రిపేర్ల బాధ్యత అర్బ న్ కంపెనీకి అప్పగించాం. ఫోన్ చేస్తే ఆ కంపెనీ నుంచి వచ్చి రిపేర్లు చేస్తారు. ఉద్యోగులను ఇంటింటికీ పంపి అర్బన్ కంపెనీ యాప్ ఎలా వాడాలో శిక్షణ ఇప్పిస్తున్నాం. వాహనాల రిపేర్లను ఆరేడు ప్రదేశాల్లో చేయించాలనుకుంటున్నాం. బీమా లేని వాహనాల రిపేర్లు ఎలా అన్నది ఆలోచిస్తున్నాం. ప్రజలు చాలా నష్టపోయారు. కానీ అన్నీ ప్రభుత్వం చేయలేదు' అన్నారు.తమ వైఫల్యాలతో ఈ వరద నష్టం సంభవించినందుకు సిగ్గుపడాల్సిన పార్టీలు ఇంకా ఎదురు దాడి చేస్తున్నాయి. వీళ్ల పార్టీ రంగు వేసి ఉన్న పెద్ద పెద్ద బోట్లు వచ్చి ప్రకాశం బ్యారేజి గేట్లను ఢీకొట్టాయి. బోట్లను లంగరు వేయకుండా ఎలా వదిలిపెడతారు? వాటితో నిన్నటి వరకూ దొంగ ఇసుక వ్యాపారం చేశారు. త్వరలో బుడమేరు ఆపరేషన్ ప్రారంభమవుతుంది. ముంపు రాకుండా కాపాడతాం.

# దేశంలో మంకీపాక్స్ నిర్ధారణ

రోగికి పశ్చిమ ఆఫ్రికా క్లేడ్-2 రకం వైరస్ ఉందని గుర్తించినట్టు కేంద్ర ఆరోగ్య శాఖ సోమవారం తెలిపింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల ప్రకటించిన ప్రజారోగ్య అత్యయికి స్థితికి కారణమైన క్లేడ్ 1 రకానికి చెందిన కేసు కాదని, ఆందోళన అక్కర్లేదని తెలిపింది. భారత్‌లో 2022 జూలై తర్వాత 30 ఎంపాక్స్ కేసులు నమోదయ్యాయి. అలాంటిదే ఈ కేసు కూడా అని కేంద్రం పేర్కొన్నది. ఎంపాక్స్ సోకిన వ్యక్తి ప్రస్తుతం ఐసొలేషన్‌లో ఉన్నాడని, అతడి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని తెలిపింది. ఎంపాక్స్ వైరస్‌కు సంబంధించి.. ప్రస్తుతం మనదేశంలో ప్రజలకు ఎలాంటి ముప్పు లేదని, వైరస్ వ్యాప్తిపై నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నామని వెల్లడించింది. ఆఫ్రికాలోని పలు దేశాల్లో ఎంపాక్స్ రెండో వేవ్ మొదలవ్వటంతో, ప్రజా ఆరోగ్యంపై గత నెలలో డబ్ల్యూహెచ్‌వో అంతర్జాతీయంగా అత్యవసర





# వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి , సెప్టెంబర్ 09:**రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ సంగారెడ్డి పట్టణంలో కురిసిన భారీ వర్షాల వల్ల రెవిన్యూ కాలనీ, శ్రీ చక్ర కాలనీ లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి తో కలిసి పర్యటించారు. లోతట్టు ప్రాంతాలలో వరద నీటితో మునిగిన ఇండ్లను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. వరద బాధితులతో మంత్రి మాట్లాడి ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలోని రెవెన్యూ కాలనీలోకి మూడు అడుగుల ఎత్తు వరకు నీరు చేరిందన్నారు.అధిక వర్షాల వల్ల కాలనీలోని దాదాపు 130 ఇళ్లల్లోకి నీరు చేరిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు.చంద్రయ్య కుంటకు ఓపెన్ డ్రైన్ ను ఏర్పాటు చేస్తామని మంత్రి స్థానికులకు హామీ ఇచ్చారు. ఎర్రకుంట చెరువు నుంచి అవుట్ ఫ్లో తగ్గిపోయిందన్నారు. కాలనీవాసులు అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు.ఇరిగేషన్, మున్సిపాలిటీ శాఖలు సమన్వయంతో తగు చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. ఎర్రగుంట, చంద్రయ్య కుంటల నీటి ప్రవాహాన్ని దిగువకు వెళ్లకుండా కొంతమంది ఇల్లు కట్టుకోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయనీ వెల్లడించారు. చెరువుల ట్రైన్ లతో పాటు పెద్ద తూములు కూడా ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తామన్నారు. రెవెన్యూ కాలనీలోకి 3 అడుగుల ఎత్తు వరకు నీరు చేరిందని పేర్కొన్నారు. అధిక వర్షాల వల్ల కాలనీలోని దాదాపు 130 ఇళ్లల్లోకి నీరు చేరిందనీ ప్రాథమికంగా అంచనా వేశామన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనీ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.చంద్రయ్య కుంటకు ఓపెన్ డ్రైన్ కావాలి.. ఏర్పాటు చేస్తామన్నారు.ఎర్రకుంట చెరువు నుంచి అవుట్ ఫ్లోర్ తగ్గిపోయిందన్నారు .కాలనీవాసులు అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు .ఎర్రగుంట, చంద్రయ్య కుంటల నీటి ప్రవాహాన్ని దిగువకు వెళ్లకుండా కొంతమంది ఇల్లు కట్టుకోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి వెల్లడించారు.చెరువుల డ్రైన్ లు , పెద్ద తూములను ఏర్పాటు చేసి వరద సమస్యను త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ పర్యటనలో భాగంగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



# పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకుడి పుట్టినరోజు వేడుకలు





**వాట్పల్లి , సెప్టెంబర్ 09 (డైలీ రిపోర్ట్):** తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల తీరుపై తరుచూ విమర్శలు వస్తున్నాయి. అధికార పార్టీ నేతలకు పోలీసులు సపోర్ట్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాటికి బలం చేకూర్చేలా వ్యవహరిస్తున్నారు కొందరు పోలీస్ అధికారులు. తాజాగా.. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడి పుట్టిన రోజు వేడుకలను పోలీస్ స్టేషన్‌లో నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై పోలీస్ ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు.

**ఏకంగా పోలీస్ స్టేషన్‌లోనే..**

ఆందోల్ నియోజకవర్గం వట్‌పల్లి పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. వట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రతాప్ రమేష్ జోషి పుట్టిన రోజు వేడుకలను ఠాణాలోనే నిర్వహించారు. వట్‌పల్లి ఎస్సై లక్ష్మణ్, కానిస్టేబుల్స్ అందరూ కేక్ కట్ చేసి.. రమేష్ జోషికి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీనిపై ఉన్నతాధికారులు స్పందించారు.

**ఐజీ సీరియస్..:**

పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకుడి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడంపై.. హైదారాబాద్ రేంజ్ ఐజీ సత్యనారాయణ సీరియస్ అయ్యారు. వట్‌పల్లి ఎస్సై లక్ష్మణ్‌పై బదిలీ వేటు వేశారు. వట్‌పల్లి ఎస్సైని విఆర్‌కు పంపించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది పాత్ర పై విచారణ జరపాలని ఆదేశించారు. దీంతో సిబ్బందిలో భయం మొదలైంది. ఈ ఇష్యూ ఇప్పుడు ఆందోల్ నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది.

**కేక్ కట్ చేసిన ఏసీపీ..**

ఇటీవల మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్.. కాంగ్రెస్ లీడర్లతో కలిసి కేక్ కట్ చేశారు. ఆయనతో పాటు సీఐ, సిబ్బంది కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. దీనిపై విమర్శలు వస్తున్నాయి. పోలీసులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఏంటని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు ఇలాంటి వేడుకల్లో పాల్గొనవచ్చా అని సోషల్ మీడియా వేదికగా డీజీపీని ప్రశ్నిస్తున్నారు.



వీధి దీపాలు ఎక్కడ?

గ్రామంలో ఎక్కడ వెలగని వీధి దీపాలు

**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో :** వర్తమన్నూర్ గ్రామంలో ఎక్కడ చూసినా వీధి దీపాలు వెలగటం లేదు గ్రామస్తులు ఎన్నిసార్లు అధికారులు చెప్పిన చెవి చివన పెడుతున్నారు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా ప్రజలు బయటకు వెళ్లంటే భయాందోళనకు గురవుతున్నారు వర్షకాలం వుండటంతో ఎక్కడికి వెలలేని పరిస్థితి పాములు తేళ్ళు రోడ్లపై వీరంగం చేస్తుంటే అధికారులు మాత్రం పటించకోవటం లేదు ప్రస్తుతం గణేష్ ఉత్సవాలు ఉన్న ఎక్కడ కూడా విధి దీపాలు వెళగటం లేదు ఇకనైనా అధికారులు చొరవ తీసుకుని విధి దీపాలు వుండేలా చూడాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డైలీ రిపోర్ట్ DAILY REPORT

DAILY REPORT TELUGU - E-PAPER - Editor: BAKKA RAVINDER - 09 Sep 2024 - Page 3 - www.epaper.dailyreporttelugu.com

# డైలీ రిపోర్టు కథనానికి స్పందించిన అధికారులు

**అదిలాబాద్ డైలీ రిపోర్ట్ బ్యూరో :** విధి దీపాలు ఎక్కడ అనే కథనానికి స్పందించిన అధికార యంత్రాంగం గడిచిన మూడు రోజులలో డైలీ రిపోర్ట్ అనే దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి అనూహ్య స్పదన లభించింది గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో రోజుల నుండి వీధి దీపాలు లేక ఇబ్బందులకు గురయ్యామని ఇప్పుడు దీపాలు ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగనికి అభినందింనలు తెలిపారు.

# ఘనంగా శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు

అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో: అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా శ్రీ కాళోజి జయంతి జన్మదిన సందర్భంగా తెలంగాణ తెలుగు భాషఉత్సవాలు నిర్వహించారు. ముందుగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలన గావించి,శ్రీ కాళోజి చిత్ర పటమునకు పుష్పాలంకరణ గావించారు.. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు భాష పై చక్కని సాంస్కృతి కార్యక్రమాలను నృత్యాలను, ప్రదర్శించారు.చక్కని పద్యాలను పటించడము, ఉపన్యాసాలను ఇవ్వడం జరిగింది. శ్రీ కాళోజి జన్మదినమును తెలుగు భాష దినోత్సవం గా జరుపుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నాను కాళోజి గారు తెలంగాణ యాస భాషను మాండలికంగా అందరికి ఉపయోగపరంగా ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో రకాల గేయాలతోపద్యాలతో మన సంస్కృతిని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు భాష ఉపాధ్యాయురాలు సుజన పాఠశాల తరఫున ఆత్మీయంగా సన్మానించారు..ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క నృత్యాలు ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు





**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా శ్రీ కాళోజి జయంతి జన్మదిన సందర్భంగా తెలంగాణ తెలుగు భాషఉత్సవాలు నిర్వహించారు. ముందుగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలన గావించి,శ్రీ కాళోజి చిత్ర పటమునకు పుష్పాలంకరణ గావించారు.. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు భాష పై చక్కని సాంస్కృతి కార్యక్రమాలను నృత్యాలను, ప్రదర్శించారు.చక్కని పద్యాలను పటించడము, ఉపన్యాసాలను ఇవ్వడం జరిగింది. శ్రీ కాళోజి జన్మదినమును తెలుగు భాష దినోత్సవం గా జరుపుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నాను కాళోజి గారు తెలంగాణ యాస భాషను మాండలికంగా అందరికి ఉపయోగపరంగా ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో రకాల గేయాలతోపద్యాలతో మన సంస్కృతిని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు భాష ఉపాధ్యాయురాలు సుజన పాఠశాల తరఫున ఆత్మీయంగా సన్మానించారు..ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క నృత్యాలు ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.


# సంగారెడ్డి పట్టణం, సిద్దిపేట, వరంగల్, లా అభివృద్ధి చెందాలి

## సంగారెడ్డి పట్టణం పూర్తిస్థాయి అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందించాలి

## జిల్లా అధికారులతో సంగారెడ్డి పట్టణ అభివృద్ధి పై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్

**సంగారెడ్డి, సెప్టెంబర్ 09 (డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి పట్టణం సిద్దిపేట, వరంగల్ పట్టణాలలా అభివృద్ధి చెందేలా ప్రణాళికల రూపొందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్లో సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిపి సంగారెడ్డి పట్టణ అభివృద్ధి పై ఆర్ అండ్ బి మున్సిపల్ ఇరిగేషన్ ట్రాన్స్కో తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. హైదరాబాద్ పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న సంగారెడ్డి పట్టణం గత పది సంవత్సరాలలో అభివృద్ధిలో వెనుకబడి పోయిందన్నారు. సంగారెడ్డి పట్టణం,సిద్దిపేట, వరంగల్, సిరిసిల్ల పట్టణాలలా ఎందుకు అభివృద్ధి చెందలేదని అధికారులను ప్రశ్నించారు. సంగారెడ్డి పట్టణం వరంగల్ సిద్దిపేట లవలే అభివృద్ధి చెందేలా అధికారులు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. పట్టణంలో బటర్ ఫ్లై లైట్లు పార్కులో ఏర్పాటు, పట్టణ సుందరీకరణ, చెరువుల అభివృద్ధి, మినీ ట్యాంక్ బండ్ ల ఏర్పాటు తదితర అభివృద్ధి చెందేలా ప్రణాళికల రూపొందించాలన్నారు. ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిపై బటర్ ఫ్లై , ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. వాటి నిర్వహణను మున్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు. పట్టణంలో పచ్చదనం పెంపొందించడం కోసం మున్సిపల్ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. వర్షాలు భారీ వరదల వల్ల లోతట్టు ప్రాంతాలు మునిగిపోకుండా ఉండేందుకు నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణం పరిధిలోని చెరువులో కుంటలు గుర్తించి వాటి ఎఫ్ టి ఎల్ లో అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వరద నీరు నిల్వ ఉండకుండా వెంటనే వెళ్ళిపోయేలా చెరువులు కుంటల్లో ఉన్న వరద కాలువలకు అవసరమైన మనుమతి పనులు చేపట్టి వరద కాలువలు, నాలాల పూడిక తీత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తూముల నుండి నీరు పోయేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ జిల్లాలోని వివిధ శాఖల అధికారుల తో పాటు, సంగారెడ్డి మాజీ శాసన సభ్యులు జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

## హాస్టల్ విద్యార్థులకు పక్కా భవనాలతో పాటు మెస్ కాస్మోటిక్ చార్జిలను పెంచాలి

## పి,డి,ఎస్,యు జిల్లా అధ్యక్షులు ఎం సురేష్














**సెప్టెంబర్ 09:(డైలీ రిపోర్ట్):**సోమవారం రోజున సాంఘిక సంక్షేమ హాస్టల్లో గురుకుల హాస్టల్ లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కాస్మోటిక్ చార్జీలను పెంచి సొంత భవనాలను కట్టించాలని పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని స్థానిక ఐటిఐ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ ధర్నా నిర్వహిస్తున్న సందర్భంగా అక్రమంగా అరెస్టు చేసి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది అనంతరం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి,డి,ఎస్,యు జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ మాట్లాడుతూద. గురుకులాలకు పక్కా భవనం లేకపోవడంతో ఇరుకు గదులలో విద్యార్థులు చదువుకునే పరిస్థితి నెలకొంది. పడుకునే రూములోనే తరగతులు నిర్వహించడం వలన తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసనతో కూడినటు వంటి గదులలో విద్యార్థులు చదువును అభ్యసించేందుకు ఇదిలా ఉంటే ఎ మొన్నటి వరకు గురుకుల విద్యార్థులకు రెగ్యులర్ టీచర్లు లేని పరిస్థితి ఉన్నది. ఇప్పటివరకు రెగ్యులర్ టీచర్లను నియమించిన పర్యవేక్షణ లోపంతో అక్షరాల ప్రభుత్వం ప్రకటించిన సంఖ్య ప్రకారం ఈ ఎనిమిది నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో 36 మంది విద్యార్థులు చనిపోయారు. సుమారు 500 మంది విద్యార్థులు ఫుడ్పాయిజన్కి లోనై హాస్పిటల్ పాలయ్యారు. ప్రభుత్వం విద్యార్థుల పర్యవేక్షణ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయకుండా అద్దె భవ నంలోనే కొనసాగిస్తూ అరకొర వసతులు కల్పించడంతో గురుకులాల్లో చేరే విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అటు ఇంటికి వెళ్లి చదువుకోలేక ఇటు గురుకులంలో ఉండలేక అడ్మిషన్ పొంది ఇంటి దగ్గరే ఉంటూ డ్రాపౌట్లుగా మారే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు సరిపోయే నిధులు కేటాయించి పక్కా భవనాలను నిర్మించి, ఆరోగ్యకరమైన భోజనమునకు తగిన నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాల సిద్ధమవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు సందీప డివిజన్ నాయకులు సిద్దు అనిల్ బన్నీ స్వాత్విక ,మల్లేశ్వరి, వాసు పప్పి ,సౌజన్య, హారిక ,నవ్య శిరీష, తదితరులు పాల్గొన్నారు.



# పేద రైతు... పుష్కర కాలం నుండి కిడ్నీల సమస్యలతో జీవన పోరాటం

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో: ఇచ్చోడ, అదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని పోన్న గ్రామానికి చెందిన... బత్తుల మల్లేష్ అనే పేద రైతు... గత 11 సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు పడుతూ బ్రతుకు జీవుడా అంటూ జీవనం పోరాటంతో సాగిస్తున్నాడు. గత 11 సంవత్సరాల క్రితం తన పంట చేలో వ్యవసాయ పనులు చేస్తుండగా అపస్మారక స్థితిలోకి వెళ్లిపోవడంతో... అప్పుచేసి ... ఆయన భార్య, కూతురు, అల్లుడు అత్యవసర చికిత్స నిమిత్తం రాష్ట్ర రాజధాని లో గల ఒక ప్రముఖ వైద్యశాలలో చూపించడం జరిగింది. అప్పుడే బత్తుల మల్లేష్ కు కిడ్నీల సంబంధిత వ్యాధులు తీవ్రంగా ఉన్నాయని డాక్టర్లు నిర్ధారించి వైద్యం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ తర్వాత నిర్మల్ బైంసా వైద్యశాలల్లో డయాలసిస్ చేయించుకోవడం జరిగిందని, తరువాత ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గల రిమ్స్ లో వారంలో మూడు రోజులు డయాలసిస్ కు ఎన్నో ఇబ్బందులతో వెళ్లి రావడం జరుగుతుందని.. మా స్వగ్రామం పొన్న నుండి రిమ్స్ కి డయాలసిస్ కి వెళ్లాలంటే మా గ్రామం నుండి సరైన సమయానికి రవాణా సౌకర్యం లేక రిమ్స్ వెళ్లే వరకు చాలా అలసమయ్యేదని కాబట్టి ఇచ్చోడ మండల కేంద్రంలో మా అల్లుడు కూతురు. కు చెందిన ఖాళీ స్థలంలో ఇతరుల నుండి బాకీ తీసుకొని రేకుల షెడ్డు వేసుకోవడం జరిగిందని.. వారంలో మూడు రోజులు డయాలసిస్ కి వెళ్లి రావడం ఉన్నందున నా భార్య కూడా ఎలాంటి పనికి వెళ్లడం లేదని... కాబట్టి కుటుంబ పోషణ కడు దుర్భరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రజా ప్రతినిధులు, దాతలు, ప్రభుత్వ ఉన్నత అధికారులు ముందుకు వచ్చి... మా కుటుంబాన్ని, నన్ను... ఆదుకోవాలని కోరాడు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికులకే కేటాయించాలి

## ఇండ్లు లేని నిరుపేదలకే ఇవ్వాలని బిజెపి డిమాండ్:

## శంకర్‌పల్లి మండల మాజీ ఎంపీపీ ధర్మన్న గారి గోవర్ధన్ రెడ్డి



శంకర్‌పల్లి: సెప్టెంబర్ 09: (డైలీ రిపోర్ట్): శంకర్‌పల్లి మున్సిపాల్టీ పరిధిలో గత మూడు సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం అత్యంత దురదృష్టకరమని శంకర్‌పల్లి మండల మాజీ ఎంపీపీ ధర్మన్న గారి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రతికా ప్రతినిధులతో మాజీ ఎంపీపీ మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పడింది స్థానికత కోసం అట్లాంటి తెలంగాణలో ఇలాంటి పరిస్థితులు ఏర్పడతాయని కలలో కూడా ఊహించలేదన్నారు. శంకర్‌పల్లి మున్సిపాల్టీ పరిధిలో, మండల పరిధిలో చేవెళ్ల నియోజకవర్గంలో పేదలు లేరా? స్థలం ఇక్కడ తీసుకొని హైదరాబాద్ నగరంలోని కార్వాన్, యాకూత్ పుర నియోజకవర్గ ప్రాంతానికి చెందిన వారికి మొత్తం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 90 శాతం కట్టబెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు? మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు కనీస ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరు అమానవీయమని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ తరపున గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క దమన నీతిని అడుగడుగునా నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. స్థానికులకు కాకుండా వేరే వాళ్లకు ఇండ్లను కేటాయిస్తే ఎమ్మార్వో, కలెక్టర్ ఆఫీసులను ముట్టడిస్తామని, ఆఫీసుల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్ మాట్లాడుతూ మైనార్టీ వాళ్ళకి ఇవ్వాలన్నప్పుడు చేవెళ్ల నియోజకవర్గంలో మైనార్టీలు లేరా అని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో రాష్ట్ర ప్రభుత్వ నిధులే కాకుండా సెంట్రల్ గవర్నమెంట్ నిధులు కూడా ఉన్నాయన్నారు. సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఎవరు అర్హులో వారిని గుర్తించి, లబ్ధిదారులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకుడు పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శంకర్‌పల్లి మండల రెవెన్యూ ద్వారానే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టారని పేర్కొన్నారు. మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉన్న నిరుపేద ప్రజలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని తెలియజేశారు. న్యాయబద్ధంగా స్థానికులకు ఇండ్లను కేటాయించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 270 రోజులు గడుస్తున్న కొత్త రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, రుణమాఫీ, మహిళలకు రూ. 2500, కొత్త పెన్షన్లు, ఒక్క లక్ష, తులం బంగారం ఏమయ్యాయని ప్రశ్నించారు? నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి కోరారు. శంకర్‌పల్లి పట్టణ ప్రధాన చౌరస్తాలో రోడ్లు, ఫతేపూర్ బ్రిడ్జి పక్కన రోడ్డు, రావులపల్లి గ్రామానికి వెళ్లే రోడ్ల పరిస్థితి ఏంటని, ఎమ్మెల్యే యాదయ్యకు ఇవి కళ్ళకు కనిపిస్త లేవా అని మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. 111 జీవో శంకర్‌పల్లి మండలానికి వద్దని, జీవోను రద్దు చేస్తే శంకర్‌పల్లి ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఇన్చార్జి వాసుదేవ్ కన్నా, మాజీ ఎంపీపీ నరసింహ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బండమీది వెంకటేష్, నాయకులు భయానంద్, పాండురంగం పాల్గొన్నారు.

# అందరు కలిసిమెలిసి శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలి సమాజంలో శాంతి లేనిదే లక్ష్యం చేరలేము

## త్వరలో రాయి సెంటర్ లలో సమావేశం నిర్వహిస్తా : జిల్లా ఎస్పీ గౌష్ ఆలం



**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో ... పోలీస్ మీకోసం అదిలాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో... ఆదివాసీలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఇచ్చోడ సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమేష్ ఆధ్వర్యంలో ఇచ్చోడ, సిరికొండ, నెరడిగొండ మరియు గుడిహాత్నూర్ మండల ఆదివాసీ నాయకులతో ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశానికి లిముఖ్యఅతిథిగా అదిలాబాదు జిల్లా పోలీసు ఉన్నతాధికారి గౌస్ ఆలం,., మరియు . %జఎ%.నాగేందర్, %ాణూాా% ఉట్నూర్ లు పాల్గొన్నారు. ముందుగా ఆదివాసీ పెద్దలు మాట్లాడుతూ.... రఘునాథ్ సిరికొండ ఆదివాసి నాయకుడు మాట్లాడుతూ...1/70 చట్టము ఉన్న మమ్మల్ని బ్రతకనివ్వడము లేదు, మా ఇంట్లోకి చొరబడి కొడుతున్నారు. తప్పు చేసిన వారిని శిక్షించుమని కోరుతున్నాం. మేము అందరి ముస్లిం లకు వ్యతి రేకము కాదు, మా ఆడవారిని చెరుపు తున్నారు, మేము అమాయకులము కానీ తెగిస్తే ఎంత వరకు ఐనా తెగిస్తం.కొడప నగేష్ మాట్లాడుతూ... తప్పు చేసిన నిందితునికి తొందరగా శిక్ష పడేటట్లు చేయాలి. సమాజములో తప్పు చేసిన వారికి శిక్ష ఖచ్చితముగా పతుందని నమ్మకము కలిగేలా చేయాలి.

**కొమరం కోటేశ్ మాట్లాడుతూ..**

ఆస్తి నష్టము జరిగింది అని అంటున్నారు. ఆదివాసీ మహిళా ప్రాణము నకు మరి వెల్కట్టగలమా? ఇచ్చోడ మండలము లో జైనూరు లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఇచ్చోడ లో బందు నిర్వహించినం. ఇక్కడ ఉన్నవాల్లతో గొడవలు లేవు అందరం కలిసే ఉన్నాం. వలన వచ్చిన వాళ్ళ వల్లనే గొడవలు జరుగుచున్నవి అన్న విషయం గమనించగలరు. అన్ని మతాలకు గ్రంథాలు ఉన్నాయి, ముస్లిం లకు ఖురాన్, హిందువులకు భగవద్ గీత, క్రిస్టియన్ లకు బైబిల్ మరి మా ఆదివాసీలకు మా రాయ్ సెంటర్ పటేల్ లె మాకు అన్ని, పటేల్ నిర్ణయమే మాకు శిరోధార్యం.మీరు ఇక్కడ మీటింగ్ పెట్టకుండా మా రాయ్ సెంటర్ కు వచ్చి మీటింగ్ పెట్టీ చూడండి. మా అది వాసీలు ఎంత అమాయకులో చూడండి. ముస్లిం అని కాదు తప్పు ఎవరు చేసినా మా అధివాసు లైన శిక్షించండి..ఏజెన్సీ లో వేరే ఎవరు వర్తక వ్యాపారం చేయరాదు, బిల్డింగ్ లు కట్టరాదు. గిరిజనులు మాత్రమే ఉండాలి, మరి చట్టం లో అది వుంది. మరి చట్టము అమలు చేయండి.మా ఆదివాసీల జోలికి వస్తె ఎవ్వరినీ బ్రతకనివ్వం. నాకు 40 సం. ఇంకా బ్రతికితే 10 సం. మేము అన్ని చూశాం, మరి మాకు అన్యాయం జరిగితే మేము బ్రతికి ఉండి కూడా అర్థం లేదు.అని ఆవేదన వ్యక్తం చేశాడు.డి.ఎస్.పి సిహెచ్ నాగేందర్ మాట్లాడుతూ... ఆదివాసులకు పోలీసులు స్నేహితులు... ఆదివాసి పల్లెలో మెడికల్ క్యాంపులు, ఆదివాసీ యువత కోసం జాబ్ మేళా కూడా నిర్వహించడం జరిగింది. ఒక సంఘటన ఫలానా కులం మతం కు చెందినదిగా భావించవద్దని.. ఎప్పటిలాగే మనమంతా శాంతిగా ఉండాలని.. ఆదివాసీ సహోదరుల సమస్యలు మొదట పటేల్తో చర్చిస్తున్నామని ఎలాంటి దబాయింపులు లేవని... పోలీసులు ఉన్నది మీకోసమని అన్నారు.అదిలాబాదు జిల్లా పోలీసు ఉన్నతాధికారి గౌష్ ఆలం,., మాట్లాడుతూ... జైనూర్ సంఘటన ఎందుకు జరిగింది అన్న విషయం దర్యాప్తు చేస్తున్నాం. ఆ నిందితుడు చాల తప్పు చేశాడు. మేము మొదటగా అక్సిడెంట్ కోణములో చూశాం, బాధితురాలు స్పృహ నుండి బయటకు వచ్చినాక జరిగిన విషయం తెలుసుకొని ఆ కోణంలో దర్యాప్తు చేస్తున్నాం. ఎవరికైనా ఆ పరిస్థితిని చూసి కోపం రావడం సహజమే, అది ఎవరైనా చేస్తారు. కానీ తప్పు చేయని వారిని శిక్ష వేయడం సరికాదు. అక్కడ అతన్ని అరెస్ట్ వెంటనే చేయడం జరిగింది కానీ అది అందరికీ వెంటనే తెలువ లేదు. ఒక్క వ్యక్తి తప్పు చేస్తే ఆ కమ్యూనిటీ అందరికీ ఆ తప్పును అంటించడం సరికాదు. ఎవరు తప్పు చేశారో ఆ వ్యక్తి ని శిక్షించాలి. మీరు ప్రస్తుతం జైనూర్ పరిస్థితి అడిగి తెలుసుకోండి, అక్కడ ప్రస్తుత పరిస్తితి చాల దారుణంగా ఉంది. నీళ్లు, కూరగాయలు, ఏవి దొరకడం లేవు. ఒక్కరి వల్ల అందరికీ ఇబ్బంది కలుగుతుంది. తప్పు చేసిన వాడిని మేము తప్పు కుండా శిక్షిస్తాం. మీ సమస్యలు ఏవైన ఉంటే మీరు మా ద్రుష్టికి తెండి. రానున్న రోజుల్లో ఉద్యోగ నోటిఫికేషన్ లు వస్తాయి చట్టము ను మీ చేతిలోకి తీసుకోని కేసులలో ఇరుక్కొని ఇబ్బంది పడొద్దు. ఎదున్న మా దృష్టికి తీసుకొని రండి, మేము మీతో ఉన్నాం అని భరోసా కల్పించారు.మీరు అందరు కలసి ఒక్కటిగా ఉండడం చాలా సంతోషం.మీ హక్కులను కాపాడడానికి మేము పోలీస్లము మీతో ఉన్నాం.మీ కోరిక మేరకు నేను రాయ్ సెంటర్లో కూడా సమావేశం ఏర్పాటు చేస్తా..ఆదిలాబాద్ జిల్లా పోలీసు తరపున అన్ని విషయాల్లో మీకు అండగా ఉంటామని కమీట్మెంట్ తో ఉన్నాం.మీరు పోలీస్ లకు కూడా శాంతిని నెలకొల్పేందుకు సహకరిస్తారని ఆశిస్తున్నాం.ఇట్టి సమావేశంలో నాలుగు మండలాల గ్రామ పటేళ్ళు మరియు రాయి సెంటర్ సార్ మేడిలు, ఆదివాసి నాయకులు,మాజీ సర్పంచ్ లు,ఆదివాసి సంఘాల నాయకులు,యువకులు మరియు సిరికొండ గుడిహత్నూర్, ఇచ్చోడ, నేరడిగొండ ఎస్సైలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రేసులో ప్రసన్న హరికృష్ణ

### నియోజకవర్గాల్లో విస్తృత పర్యటనలు.

### నిరుద్యోగ, ఉద్యోగ వర్గాల నుండి అనూన్య మద్దతు.

### ఉద్యోగానికి రాజీనామా చేసే యోచన.



**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** ఉత్తర తెలంగాణలో మరో రాజకీయ రణం కు రంగం సిద్ధమవుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ గా కొనసాగుతున్న టీ. జీవన్ రెడ్డి పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో మరికొద్ది రోజుల్లో ఈ ఎన్నికకు షెడ్యూల్ ను ప్రకటించే అవకాశం కలదు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల పరిధిలో పట్టభద్రులు ఎన్నుకునే ఎమ్మెల్సీ పదవి కోసం పోటీ చేయాలని రాష్ట్రంలోని అన్ని పార్టీల నుండి అభ్యర్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పార్టీలనుండే కాకుండా కొంతమంది విద్యావేత్తలు కూడా పోటీలో నిలిచే అవకాశం కలదు. కాంగ్రెస్ నుండి ప్రస్తుత ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి రెండోసారి పోటీచేస్తారా లేదా అన్నది త్వరలోనే తేలనుంది. బీజేపీ నుండి రాణి రుద్రమ దేవి తో పాటు పలువురు పోటీలో నిలిచేలా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇక బీఆర్ఎస్ నుండి కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్ తో పాటు ఓయూ విద్యార్థినేత ఒకరు బరిలో నిలిచేలా తనవంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. పార్టీలనుండే కాకుండా విద్యాసంస్థల అధిపతి నరేందర్ రెడ్డి తో పాటు మరికొందరు విద్యావేత్తలు కూడా స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచేలా అంతర్గత ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**పోటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ**

తెలంగాణలో సుమారు 15 ఏళ్లుగా పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న లక్షలాది మంది అభ్యర్థులకు విన్నర్స్ పబ్లికేషన్స్ పుస్తకాల ద్వారా, మొటివేషనల్ స్పీచ్ ల ద్వారా సుపరిచితమైన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ నిరుద్యోగ, ఉద్యోగుల అభ్యర్థన మేరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలుస్తున్నారు. నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యలను తెలుసుకోవడమే లక్ష్యంగా ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. తన పర్యటనలో ఆయన నేరుగా నిరుద్యోగ అభ్యర్థులతో పాటు ఉద్యోగులను ప్రత్యక్షంగా కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. తమ సమస్యలను తెలుసుకోవడానికి తమ దగ్గరికే రావడం పట్ల నిరుద్యోగులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ తమ మద్దతు మీకే అని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. తన పర్యటనలో ఎక్కడ లైబ్రరీ ఉంటే అక్కడి అభ్యర్థులకు పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే ఎలాంటి మెళకువలు పాటించాలని అనే అంశంపై మార్గనిర్దేశం చేస్తున్నారు. అనంతరం అక్కడే లక్షల రూపాయల విలువ చేసే ప్రామాణిక పుస్తకాలను, ఆన్లైన్ కోర్సులను ఉచితంగా అందజేస్తున్నారు. తన పర్యటనలో అక్కడక్కడ జాబ్ మేళాలు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. తాను వెళ్లిన చోట్లలో నిరుద్యోగ, ఉద్యోగులనే కాకుండా అన్ని సామాజిక వర్గాల నేతలను కలుస్తూ వారి మద్దతును కూడగట్టుతున్నారు.

**నిరుద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి ని కలిసిన ప్రసన్న హరికృష్ణ**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన జాబ్ క్యాలెండర్ లోను వివిధ విద్యావేత్తలతో కలిసి ప్రసన్న హరికృష్ణ సైతం సలహాలు, సూచనలు అందించడం జరిగింది. అలాగే గ్రూప్-2 అండ్ గ్రూప్-3 నోటిఫికేషన్ లలో పోస్టుల సంఖ్య పెంపు, డీఎస్సీ లలో పోస్టుల సంఖ్య పెంచి ఆఫ్ లైన్ లో నిర్వహించడం, గ్రూప్-2 లో భాగంగా ఉన్న ఎక్సైజ్ ఎస్ఐ ఎత్తు 167.6 %ఎఎ% నుండి 165 %ఎఎ% కు తగ్గించడం. గురుకుల నియామకాల్లో బ్యాక్ లాగ్ లేకుండా ఉద్యోగాలను నింపాలని, అదేవిధంగా రీలిక్విష్మెంట్ విధానాన్ని అమలు చేసేలా చూడడం వంటి అంశాలలో తన మిత్రుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రెండుసార్లు కలిసి నిరుద్యోగుల అభ్యర్థనలను సీఎం తో చర్చించి వినతిపత్రాలను అందజేశారు.

**ప్రసన్న హరికృష్ణ చేపట్టిన సామాజిక కార్యక్రమాలు**


ఒక పక్క ఉద్యోగ బాధ్యతలను నిర్వరిస్తూనే మరోపక్క అనేక సామాజిక కార్యక్రమలలోను ప్రసన్న హరికృష్ణ ముందు వరుసలో ఉంటారు. చదువుకోవాలని తపన ఉండి పేదరికం కారణంగా చదువుకోలేని వారికి ప్రసన్న అండగా నిలిచి వారు కోరుకున్నచోట చదివేలా ఆర్థికంగా చేయుతను అందించి ఎంతో మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని కట్నపల్లి లో అనాధలైన ఇద్దరు ఆడ పిల్లలకు అన్నగా నిలిచి ఆర్థిక సహాయంను అందించారు. అలాగే ఆదిలాబాద్ జిల్లా సిరికొండ ప్రాంతానికి చెందిన యువకుడికి వైద్యఖర్చులను అందించి తన ఉదారతను చాటుకున్నాడు. కేరళ వరదల సహాయంలోను తన వంతు బాధ్యతగా నగదును అందించాడు. రాష్ట్ర వ్యాప్తంగా గల ప్రభుత్వ స్టడీ సర్కిల్స్ లలో ఉచితంగా కెరీర్ గైడెన్స్ క్లాసులను తీసుకున్నారు. ఇలా ఇటు విద్యావేత్తగాను అటు సామాజిక కార్యకర్తగాను సేవలు అందిస్తున్న ప్రసన్న హరికృష్ణ ను ఎమ్మెల్సీ గా గెలిపించుకుంటే చట్టసభల్లో అట్టడుగు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, వచ్చే భావితరాల రాజకీయాలకు బాటలు వేసే నియామకాన్ని మనం గెలిపించుకున్నట్లు ఉంటుంది. ఉద్యోగానికి రాజీనామా చేసే యోచనలో ప్రసన్న హరికృష్ణ ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల- గజ్వేల్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ (బాటనీ) గా విధులు నిర్వర్తిస్తున్న ప్రసన్న హరికృష్ణ తన ఉద్యోగానికి రాజీనామా చేసి క్రియాశీల రాజకీయలోకి వచ్చే యోచనలో ఉన్నట్లు సన్నిహితుల ద్వారా తెలుస్తుంది.



### గణేష్ నగర్ గణపతిని దర్శించుకున్న చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్

శంకర్పల్లి: సెప్టెంబర్ 09: (డైలీ రిపోర్ట్): శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు గణేష్ నగర్ కాలనీలో నెలకొల్పిన గణేష్ మండపానికి సోమవారం రాత్రి చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ హాజరయ్యారు. అనంతరం భీమ్ భరత్ గణపతికి ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్థానిక కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ భీమ్ భరత్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, మాజీ ఎంపీపీ నర్సింలు, ఎంపిటిసి ఎజాస్, నాయకులు కృష్ణారెడ్డి, మధు, నటరాజా, శ్రీనివాస్, రాము కాలనీవాసులు పాల్గొన్నారు.

### తెలంగాణ పిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్



**శంకర్పల్లి సెప్టెంబర్ 09:(డైలీ రిపోర్ట్):** టీపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని సోమవారం ఆయన నివాసంలో చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామెన బీమ్ భరత్ గారు మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.. మరియు వీరితో పాటు చేవెళ్ళ నియోజక వర్గం లోని శంకర్ పల్లీ మున్సిపల్,మండలంలో నీ భారీ సంఖ్యలో పెద్దలు , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఎట్టకేలకు ఆర్మూర్ నుంచి ఆదిలాబాద్ రైల్వే పనులు ప్రారంభం



**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో::** తెలంగాణ లోని ఉత్తర భాగం లోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పశ్చిమ ప్రాంతం రైల్వే సౌకర్యం లేక చాలా వెనుక బాటుకు గురి అయినది. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ కు వెళ్ళాలి, అక్కడ చదువులు కొనసాగించాలి అంటే డబ్బులు ఉన్న ధనవంతులకే సాధ్యం ఎందుకంటే పేద జనాలు నేడు చదువు కొనలేరు. అంతకన్నా బస్ కిరాయిలు భరించి అంత దూరం వెళ్లలేక అరకొర చదువు ఇక్కడే కొనసాగించి చిన్న చితక ఉద్యోగాలు చేయడం లేదా కులవృత్తి, ఏమి లేకుంటే వ్యవసాయం, వ్యవసాయకూలీలు గా ఇక్కడి యువకులు ఉండిపోవడంతో ఇప్పటికి ఈ ఆదివాసుల జిల్లా వెనుక బడిందిఅనిచెప్పవచ్చు.అయితే 2014 నుంచి కొత్త తెలంగాణ కొత్త పాలన తో అయిన అభివృద్ధిచెందుతుంది అంటే అధికాలేదు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆదిలాబాద్ లో బీజేపీ కి మంచి మెజారిటీ వస్తుంది. దీంతో బీజేపీ మీద ఆశలు పెంచుకొన్న జిల్లా ప్రజలు ఈ జిల్లా కు రైల్వే లైన్ ఆర్మూర్ నుంచి ఆదిలాబాద్ తొందరగా వస్తుంది. అనుకున్న కాస్త ఆలస్యం అయినది. ఆలస్యం అయినప్పటికీ ప్రస్తుత ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్ చొరవ, కృషి పట్టుదలతో ఎట్టకేలకు గత వారం రోజుల నాడు ఆర్మూర్ నుంచి ఆదిలాబాద్ రైల్వే లైన్ సర్వే పనులు ఇచ్చోడ మండలం లోని జామిడి గ్రామం వద్ద ప్రారంభం అయినవి. ఆదిలాబాద్,ఆర్మూర్ రైల్వే లైన్ పనులు ఆదిలాబాద్ ఎంపీ. జి నగేష్ చొరవతో యుద్ధప్రాతి పదికన ప్రారంభించారు.గత నాలుగు రోజుల క్రితం రెండు విమానం లతో ఏరియల్ సర్వే చేశారు.అనంతరం ఇటీవల ఇచ్చోడ మండలం జామిడి గ్రాములో భారీ యంత్రాలతో సర్వే పనులు ప్రారంభించారు. ఈ పనులు చూసి స్థానిక ప్రజలు రైల్వే పనులు జరుగుతున్న ప్రాంతం చూసి సంతోసంవ్యక్తంచేస్తున్నారు.ఇప్పుడు ఖచ్చితంగా పనులు జరిగి ఇచ్చోడ పరిసరాల ప్రజలకు రైల్వే ప్రయాణం కల్గుతుందని ఆశాభావంతోఉన్నారు.ప్రజలు ఎంపీ నగేష్ పని తనం చూసి ఎంపీ అంటే ఇట్లుండాలి చెప్పడం కాదుచేసిచూయించేనాయకుడుఅనిఅభినందనలు తెలిపారు.వచ్చే రెండు సంవత్సరంలలో మనం హైదరాబాద్ రైల్వే లో ప్రయాణం సాగించవచ్చని పలువురు భావిస్తున్నారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707